RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 145 ఆదివారం, మార్చి 23 2025 , పేజీలు - 4 వెల : 2/- | https://epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

### డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

**చెన్నై,మార్చి22:** జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు.




పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## దక్షిణదిని దెబ్బతీసే కుట్ర

### ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు

**- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు**

**చెన్నై,మార్చి22 :** డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమి టేషన్‌పై చెన్నై లోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన



## స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

**బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్**



**హైదరాబాద్,మార్చి22:** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు.

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

### డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం

**కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్,మార్చి22:** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబి స్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి




రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

**న్యూఢిల్లీ,మార్చి22 :** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝళిపిం చింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సై ట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసిం ది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యా ంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

## తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

# ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

**కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్**

**గజ్వేల్,మార్చి22:** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది



బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

**నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం**

**హైదరాబాద్,మార్చి22:** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చాలని



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు.

## పెరుగుతున్న విద్యుత్ వాడకం

### వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22:** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. మున్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు



సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకు మించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

**- కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి,మార్చి22:** ఆంధ్రప్రదేశ్‌లో



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు..

## మెట్రోరైల్ సమయం పొడిగింపు


### ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

**హైదరాబాద్,మార్చి22:** హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి.



# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ...

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం చౌరస్తా నుండి దమ్మైగూడ మున్సిపాలిటీ రాజీవ గాంధీ విగ్రహం వరకు నాగారం మున్సిపాలిటీ మరియు దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్‌లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు,కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత, నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, దమ్మైగూడ మున్సిపాలి టీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,దమ్మైగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, నాగారం, దమ్మైగూడ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,అఖిలేష్, కీసర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,నాగారం, దమ్మైగూడ మున్సిపాలిటీ, మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, S.C సెల్ బీసీ సెల్, మైనారిటీ సెల్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ బెజుగామ శ్రీధర మూర్తి కి డాక్టరేట్

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి యస్ ఈ -నెట్‌వర్క్స్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న బెజుగామ శ్రీధర మూర్తి కి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. శనివారం కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, బి శ్రీధర మూర్తి "ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ అండ్ సెగ్మెంటేషన్ తో ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణకు డీప్ లెర్నింగ్ మోడల్" అనే శీర్షికతో తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. చెన్నైలోని భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సెల్వప్రియ సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయవంతంగా పూర్తి చేశారు.అతని పరిశోధనలు ఊపిరితిత్తుల కణితుల గుర్తింపు మరియు వర్గీకరణకు వర్తిస్తుంది. ఇది ఊపిరితిత్తుల క్యాన్సర్ గుర్తింపు యొక్క ఖచ్చితత్వాన్ని మెరుగు పరుస్తుంది. ఈ అద్భుతమైన పరిశోధన పని ప్రారంభ దశలలో ఊపిరితిత్తుల కణితులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. పరిశోధన ప్రయాణంలో, శ్రీధర మూర్తి ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో 4 సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు బెజుగామ శ్రీధర మూర్తిని శుభాకాంక్షల తో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ - నెట్‌వర్క్స్ విభాగం అధిపతి, డాక్టర్ వి. శంకర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరాచారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల బెజుగామ శ్రీధర మూర్తి ని అభినందించి శుభాకాంక్షలు



తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# ముగ్గురు చ్కెన్ స్నాచర్లతో పాటు ఒక దొంగను అరెస్టు చేసిన పోలీసులు






**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చ్కెన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్టు చేసారు. ఈ మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4లక్షల 90వేల రూపాయల విలువగల, 77.750 గ్రాముల బంగారంతో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు,ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ.

**హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చ్కెన్ స్నాచింగ్ కేసు వివరాలు:**ఈ కేసు సంబందించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోట చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోక పోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చ్కెన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు ఈ రోజు ఉదయం పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు, మట్టెవాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చ్కెన్ స్నాచింగ్ కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం, పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.


**కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చ్కెన్ స్నాచింగ్ కేసు వివరాలు**

ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్ లో నివాసం, హనుమకొండకు చెందినవాడు కాగా మరో నిందితడు చుక్క మురళీ(26) నడికుడ గ్రామం, హన్మకొండకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఒకడ్కెన సంపత్ కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టక పోవడం సులభంగా డబ్బు సంపాదించాలను కున్నాడు. ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఈ ఇద్దరు నిందితులు కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణాం షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. ఈ ఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇరువై నాలుగ గంటలోపే నిందితులను శనివారం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గోలుసుకున్న సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో జరిగిన చోరీకి సంబంధించి వివరాలు:**పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కార్తీక్ (35), కర్నాటక రాష్ట్రం,ప్రస్తుతం వనస్థలి పురం నివాసం వుంటున్నాడు.నిందితుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హెూటళ్ళ వ్యాపారం నిర్వహించే చెందిన స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్ గా పనిచేసేవాడు. నిండితుడు జల్సాలకు అలవాటు పడ్డాడు. సులభంగా సంపాదించాలనుకున్న నిందితడు ఆవకాశం కోసం ఎదురు చూసాడు. ఇంటిలో కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్ కుమార్ కలిసి కారులో ఈ నెల 18వ తేదిన కాజీపేటకు చేరు కోని ఇక్కడే హెూటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి 8లక్షల డబ్బు బ్యాగును తీసుకున్న బాధితుడు వినయ్ కుమార్ డబ్బు బ్యాగును తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్ర పర్చాడు. సూమారు రాత్రి 9గంటలకు భీమారం ఒక హెూటల్ లో రూం సేదతీరిన వ్యాపారస్తులునిందితుడ్కెన కారు డ్రైవర్ భోజనానికి వెళ్ళుతున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చి న ఎనిమిది లక్షల రూపాయల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయినాడు. ఈ సంఘటనపై వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూ సి ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ టెక్నాలజీని వినియోగిం చుకోనీ శనివారం హైదరాబాద్ వనస్థలిపురం లో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు పై మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొ వడం ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి జనార్ధన్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఏసిపిలు మధు సూదన్, దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ, సతీష్, రవికు మార్, సుధాకర్ రెడ్డి ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు సిసిఎస్, టాస్క్‌ఫోర్స్, హన్మకొండ, మట్వాడా, కాజీపేట పోలీస్ స్టేషన్ల కు చెందిన ఎస్.ఐలు,ఇతర సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం జేపీసీ ప్రత్యేక సమావేశం

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక చేర్యాల, సిద్ధిపేట జిల్లా :** చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక వాసవి గార్డెన్ లో చేర్యాల రెవెన్యూ డివిజన్ జేపీసీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జేపీసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో చేర్యాల రెవెన్యూ డివిజన్ గురించి రాజకీయ పార్టీలు విద్యావేత్తలు యువజన సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించుకున్నారు ఈ సమావేశం అనంతరం జేపీసీ చైర్మన్ నరసయ్య పంతులు మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ గురించి నాలుగు అంశాలు చర్చకు రాగా ముఖ్యంగా నాలుగు మండలాలలో పాదయాత్ర చేయడం, అసెంబ్లీ ముట్టడి,నాలుగు మండలాలలో బంద్ చేయడం,నాలుగు మండలాలలో మానవ హారాలుగా ఏర్పడి నిరసనలు వ్యక్తం చేయడం, రాబోయే రోజుల్లో ఈ నాలుగు అంశాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేయడం జరుగుతుందని తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు తమ పోరాటాలు ఆపమని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నుండి రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య,



నాగేశ్వరరావు,మేడిశెట్టి శ్రీధర్, టిడిపి రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు, సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి సురేష్, మరియు ఇతర పార్టీ నాయకులు, వివిధ సంఘాల నేతలు, మేధావులు, పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక : కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్...





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:**ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మత సామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఘట్కేసర్ మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# జోనల్ కమిషనర్ నీ కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్:**ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైనేజీ పనులను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట్ గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభం

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిధులతో**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 22 మార్చ్:**రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిధులతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నారాయణ ఆధ్వర్యంలో ఐదు లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డమీది నారాయణ,బత్తిని మల్లయ్య, ఏనుగుల పర్శరాములు,బత్తిని భూమయ్య,గడ్డమీది వీరేశం,బత్తిని స్వామి, పాల్గొన్నారు.

# సదరన్ క్యాంప్ లో దివ్యాంగులకు అవసరమైన వసతులు కల్పించాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్ సదరం క్యాంప్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం,సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలనుదివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డా. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా లిఅరెస్టు అరెస్టు చేయగా ఒక పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జైలులో వున్నారు.నిందితుల నుండి పోలీసులు వీరి నుండి సుమారు 78 లక్షల 63 వేల రూపాయల విలువ గల గడువు తీరున మరియు నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు,ఆరు సెల్‌ఫోన్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1.ఇరుకుల్ల వేదప్రకాశ్ (53), మట్టెవాడ, వరంగల్. 2. మహ్మద్ సిద్దిక్ ఆలీ (46),లక్ష్మీ పురం, వరంగల్. 3. నూక రాజేష్ ఆలియాస్ రాజు (40),సుల్తాన్‌బాద్,పెద్దపల్లి జిల్లా. 4. యల్లం సదాశివుడు (57), కరీంనగర్. 5.యం.డి రఫీక్(50), గొవిందరావుపేట, ములుగు జిల్లా. 6. ఆళ్లచేరువు శేఖర్ (37),మదుగు,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర. 7.పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా. 8. విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు). 9.ముద్దగుల ఆదిత్య (32),హైదరాబాద్ (ప్రస్తుతం జైలులో వున్నాడు).ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు, వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతం లోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్, రాజేష్, సదాశివుడు లను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ మరియు గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం పోలీసులు నిందితులను విచారించగా ప్రధాన నిందితుడ్కైన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచన తో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడువు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితుల్కైన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జైలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీల్కైన దనూక, టాటా, రైల్స్, బెయర్, అడ్మా తో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విక్రయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయ దారులకు విక్రయిస్తూ మోసగించేవారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్య లు గతం లోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు. ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్‌ల గౌడ లపై టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వ్యవహారాలో నిందితులను పట్టు కొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధు సూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా పదవ ఆదివారం చివరి వారం అగ్నిగుండాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**



**మనప్రజాప్రతినిధి//చేర్యాల సిద్దిపేట జిల్లా:** కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి ఆదివారం అగ్నిగుండాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధిం చిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. పెద్ద తోట బావి పెద్దపట్నం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో ఎనబయ్ సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుం ధన్నారు ఇంకా ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 22:**చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద సురేష్ కు 60,0000. రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్, రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నాశెన్న నర్సింహ, ఉపాధ్యక్షులు తిగుళ్ల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, జ్ఞానేశ్వర్,సీనియర్ నాయకులు ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎండి నసీరుద్దీన్ శంభుని నారాయణ మంద రాజులు చాకలి పాండు గంట్యాల శ్రీనివాస్ తాళ్లపల్లి ప్రవీణ్, చౌదరి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

**రక్త దాన శిబిరం ని ప్రారంభిచిన వేములవాడ టౌన్ &రూరల్ ఇన్స్పెక్టర్ లు వీర ప్రసాద్, శ్రీనివాస్,రూరల్ ఎస్ ఐ మారుతీ**




**మనప్రజాప్రతిని/రాజన్నసిరిసిల్ల తేది ,22 , మార్చి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7 ని పురస్కరించుకొని ముందుగానే రక్త దాన శిబిరం ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 60 మంది రక్త దాతలు పాల్గొని రక్త దానం చేశారు అని ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా డా:చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మంచి నడవడిక కలిగి ఉండాలి అని,ఆరోగ్యం ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని , యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా డ్రగ్స్ (గంజాయి )కి అలవాటు పడి ఆరోగ్యం పాడుచేసుకొని బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దు అని, సమాజ సేవ లో భాగంగా యువత ముందు కు వచ్చి స్వచ్ఛందంగా రక్త దానం చేయటం అభినందనీయం అని యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిసెల రాజశేఖర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, దూలం రామ్ కుమార్, రాకేష్, రాహుల్, గణేష్, హేమంత్, ప్రశాంత్ మరియు రక్త దాతలు పాల్గొన్నారు.

## నీరు వృధా చేస్తే మిగిలేది కన్నీరే,జలం లేకుంటే లేదు జీవనం:విశ్వశాంతి లో జల దినోత్సవం







**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 22:**నీటిని వృధా చేస్తే చివరకు మిగిలేది కన్నీరేనని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ జల దినోత్స వాన్ని ( మార్చి 22 ) పురస్కరించుకొని శనివారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థు లకు నీటి పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. జలం మన బలం,జలం మన గళం , జలం మనకు ప్రాణాధారం,జలం లేకుంటే లేదు జీవనాధారం, నీటి వృధాను అరికడదాం,జీవకోటి మనుగడకు చేయూతనిద్దాం,అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.నీళ్లు కన్నీళ్ళ రూపంలో చూడకుండా ఉండాలంటే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 200 కోట్ల మందికి శుభ్రమైన తాగునీరుఅందడం లేదన్నారు. అపరిశుభ్రమైన నీటి వినియోగం కారణంగా టైఫాయిడ్ తదితర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. నానాటికి భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని నీరు వినియోగంపై ప్రజలకు అవగాహన కొరకు 1992 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు.

## బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం రోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహన దారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడంజరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఎస్సైరవి,సాగర్,పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ని తనిఖీ చేసిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 22:**చేగుంట తాసిల్దార్ కార్యాలయాన్ని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, అనంతరం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్ లను, ధరణి అప్లికేషన్లను, తనిఖీ చేశారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్ లను జాగ్రత్తగా పెట్టి, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ , డిప్యూటీ తాసిల్దార్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి..







**మనప్రజాప్రతినిధి//చేర్యాల మార్చి 22:** ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించి వెంటనే బకాయి వేతనాలు అందించా లని అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, భూమిలేని నిరుపేద ఉపాధి కూలీల కుటుంబాలకు 12000 రూపా యల చొప్పున ఆత్మీయ భరోసా వెంటనే మంజూరు చేసి అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల టౌన్ కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాల యం సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ గారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గౌర్రె శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి బోయిని మల్లేశం, అధ్యక్షులు గుండ్ర రవీందర్,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హాలో వి ఓ ఏ చలో హైద్రాబాద్



**ప్రజాప్రతినిధి//జహీరాబాద్:** జహీరాబాద్ మండలం వి ఓ ఏ లు 25 వ తేదిన తల పెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానీకి వెళ్ళటానికి మండలం ఏ పి ఎం గారికి మరియు మండల సమైక్య అధ్యక్షులు గారికి నోటీసు ఇవ్వడం జరిగింది ఎన్నికల హామీ మేరకు కనీస వేతనం రూ!! 20000/-,ఉద్యోగా భద్రత కల్పించి, ఆరోగ్య బీమాతో పాటు ట్యాబ్, డాటా రీఛార్జ్ మరియు ప్రమాద భీమా కల్పించాలనిఏ పి ఎమ్.శివకుమార్ కి నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు ఎం.అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు విజయ్, కోశాధికారి అనసూజా, సలహాదరు అశోక్, విఓఏ లు రాజకుమార్,సుబ్బారావు, గణేష్, లలిత,శశికల, అనిత విఏఓ లు పాల్గొన్నారు

## అధ్యాపక వ్యవస్థకే తలమానికం కునాటి సురేష్ తలపా దామోదరం రెడ్డి





**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:**2024 వ సంవత్సరం గాను రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా కునాటి సురేష్ దుశ్యాలువ తో ఘనంగా సత్కరించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి,తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో ఇటువంటి అధ్యాపకులు ఉండడం ఎంతో గర్వకారణం అని కూనాటి సురేష్ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లలో విద్యాశాఖ మంత్రుల చేతులతో మరియు రాష్ట్రపతి చేతుల మీద ఎన్నో అవార్డులు, పథకాలు, అందుకున్న ఘనత ఒక్క కూనాటి సురేష్ దక్కిందని, ఇటువంటి అధ్యాప కులు శ్రీకాళహస్తిలో పుట్టడం శ్రీకాళహస్తికే గర్వకారణమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా పాల్గొన్నారు..

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా%ಁ%ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బందోబస్తు పరిశీలించేందుకు శనివారం రోజు నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.

## బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో శనివారం బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బాల వికాస హసన్ పర్తి మండల మహిళ కో..ఆర్డినేటర్ అలువాల శోభ హాజరై మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణదారం అయినా నీరు అలాంటి నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఈ భూ ప్రపంచంలో ప్రతి ప్రాణి జీవించడానికి నీరు అవసరం, ప్రతి మనిషికి ప్రతి రోజు ఐదు లీటర్ల నీళ్లు తాగడానికి పరిశుభ్రమైన నీరు అవసరం. 50 లీటర్లు ఇంటి అవసరాలకు, ఇతర అవసరాలకు 200 లీటర్లు ప్రస్తుతం కావాలి కానీ ఇక్కడ పరిశుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగుతున్నది 2050 సంవత్సరాల వరకు 55% మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి రానున్న రోజుల్లో ఏర్పడుతుందని ఐక్యరాజ్య సమితి నివేదికలు తెలియ జేస్తున్నాయి నిత్య జీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది ఎందుకంటే భూమిపై 70% నీరు ఉన్నప్పటికీ దానిలో 20% మాత్రమే మంచినీటి చెరువులు బావులు, నదులు ఉన్నాయి వాటి ద్వారా మనకు త్రాగడానికి నీరు లభిస్తున్నది ఇప్పుడున్న పరిస్థితులలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరాలకు నీరు సరిపోవడం లేదు అంతేకాకుండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యం ఉష్ణోగ్రతలు వాతావరణం లో మార్పులు పెరిగి భూమి లోపల నీటిని పీల్చి వేస్తున్నాయి తద్వారా భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయి ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రస్తుతం ఇప్పుడున్న పరిస్థితుల్లో మానవులు త్రాగడానికి నీరు లేక నీటిని ఫిల్టర్ చేయబడిన క్యాన్లను బాటిల్లను నీటిపై ఎక్కువగా ఆధార పడడం చూస్తూనే ఉన్నాం నీటిని చుక్క, చుక్కాగా పొదుపు చేసి భావి తరాలకు అందించ వలసిన బాధ్యత ఉందని నీటిని ఈ రకంగా పొదుపు చేయవచ్చు 1) నల్లాల నుండి నీరును కారి పోకుండా జాగ్రత్తలు, 2) ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి, 3) మనం కాళ్ళు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటి లోని చెట్లకు మళ్లించాలి, 4) వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి, 5) మనము పండ్లు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్ లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి,6) వాన నీటిని చెరువుల లోనికి కాలువల లోనికి మళ్ళించాలి,7) మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది,ఎక్కడపడితే అక్కడ మొక్కలనునాటి పెంచాలి, ఈ రకంగా మనం నీటిని సంరక్షించుకోవాలి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాలుగా నీటిని పొదుపుగా చేసుకోవచ్చు అని విద్యార్థులకుగ్రామస్తులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయులచే తాగునీరు, సాగునీరు, జీవనానికి మారుపేరు, జల సంరక్షణ, ప్రకృతి రక్షణ, నీటిని కాపాడుకుందాం, నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు ప్రజలను చైతన్యం చేయుట కోసం గ్రామంలో ర్యాలీగా తిరగడం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జి శ్రీధర్, ఉపాధ్యాయులు పి శ్రీహరి, ఏ అనిత, బి శ్రీధర్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, బాలవికాస కో..ఆర్డినేటర్స్ అలువాల శోభ, పుల్ల పద్మ, గ్రూప్ లీడర్స్ రేణుకుంట్ల దీపిక, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణే.. ప్రాణ సంరక్షణ.

**-దివ్య జ్యోతి. జిల్లా భూగర్భ శాఖ అధికారి.**



**వనపర్తి జిల్లా మన ప్రజా ప్రతినిధి:**పెద్దమందడి: మార్చ్ 22 బీజల సంరక్షణే ప్రాణ సంరక్షణ అని జిల్లా భూగర్భ జలశాఖ అధికారిని దివ్య జ్యోతి అన్నారు.శనివారం పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణదారమని చెప్పారు. నీరు ఎక్కడ ఉంటే ఆహ్లాదం అక్కడ పరిమలిస్తుందని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని తాగడంతో పాటు పంటల సాగుకు ఉపయోగిస్తామని అందుకు అనుగుణంగా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని తెలిపారు. గ్రామాలలో కుళాయిల దగ్గర నీరు వృధాగా పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మనం సంరక్షించే నీటి బొట్టు భావితరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ ఓ శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, కురుమయ్య, ఏఈఓ మధు, హెచ్ఎం కృష్ణవేణి, సువర్ణ ఆనంద్ డిఈఓ గౌస్, డి ఈఈ, మహేశ్వరి వెంకటేష్, కృష్ణారావు పాల్గొన్నారు సమావేశంలో మాట్లాడుతున్న ప్రాణ సంరక్షణ దివజ్యోతి జిల్లాభూగర్భశాఖ అధికారి

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల తేది ,22,మార్చి:**సిరిసిల్ల పట్టణంలోని కుసుమరాయ్య, గీతనగర్ తో పాటు పలు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి,పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధులలో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సలహాలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ..ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 163 డి ఎన్ ఎస్ ఎస్-2023 అమలులో ఉంటుందన్నారు.పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ,సిబ్బంది ఉన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:** శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వామివారి దర్శనం అనంతరం పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఈరోజు కొమరవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరిచి ప్రజలను మోసం చేస్తుందని ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు రైతులు నీరు రాక పంటలు ఎండి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అన్ని రిజర్వాయర్లు నీటితో నింపి పంట కాలువలకు నీరు విడుదల చేయడం ద్వారా రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అది వదిలేసి ప్రతిపక్షాలను వేధించడం చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలను ఆదుకోవాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మా పాఠశాల విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి**




**మన ప్రజా ప్రతినిధి/మానకొండూర్ తేదీ 22 మార్చ్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ ఎస్సీ కాలనీ పాఠశాలలో విద్యార్థులు నమోదు కొరకై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మంచి మార్కులు వచ్చాయని అన్నారు. మానసిక శారీరక నైపుణ్యతలు పెంపొందాయని అన్నారు.మా పాఠశాలలో విద్యార్థుల నమోదుకు మా పాఠశాల విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్ లు అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో సాధించిన విద్యా ప్రమాణాలను ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కంటే నైపుణ్యత సాధించారని అన్నారు.మా పాఠశాలలో విద్యార్థులను నమోదు చేయించినట్లయితే నమ్మకాన్ని కలిగించి నాణ్యమైన,గుణాత్మకమైన విద్య అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ. రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదానికి విరాళం



**శ్రీశైలం మార్చి 21 (మన ప్రజాప్రతినిధి) :**దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణదాన ట్రస్టుకు విరాళం రూ. 1,00,011/-లను శ్రీ బి పల్లవి, నెల్లూరు వారు, గో సంరక్షణ పథకానికి విరాళ పథకం రూ. రూ. 1,00,011/-శ్రీ బి. మౌనిక, నెల్లూరు వారు, అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,00,011/-లను బి. యామిని సురేష్ రెడ్డి, నెల్లూరు, అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1, 00,011 శ్రీ బసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గో సంరక్షణ పథకానికి విరాళ పథకం రూ. రూ. 1,00,011/-లను బసిరెడ్డి సాయిచరణ్, నెల్లూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, పర్యవేక్షకులు టి. హిమబిందు, నాగరాజులకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల తేదీ, 22 ,మార్చి :**సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు

## అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేవు




**మన ప్రజా ప్రతినిధి/మక్తల్ మార్చు 22:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తున్నది. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సిపిఎం మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా ఈరోజు ఉదయం దాసరి దొడ్డి గ్రామంలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం. నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.ఈరోజు మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో సిఐటి సిపిఎం నేతలను పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఏమైనా చర్యని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు